## నూతన రచయితలకు నవలల పోటీలు

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 16: కొత్తగా నవలలు రాస్తున్న రచయితలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో అంపశయ్య నవీన్ లిటరరీ ట్రస్ట్ వరంగల్ ఆధ్వర్యంలో నవలల పోటీలను నిర్వహిస్తున్నట్లు ట్రస్ట్ కార్యదర్శి డీ స్వప్న ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్తమంగా ఉన్న మొదటి నవలకు ప్రథమ బహుమతి రూ.10,000, ద్వితీయ బహుమతి రూ.5,000ల పారితోషికాన్ని డిసెంబర్ 24న ప్రముఖ రచయిత అంపశయ్య నవీన్ పుట్టిన రోజు వేడుకల్లో ప్రదానం చేస్తామని పేర్కొన్నారు. రచయితలు తాము రాసిన నవలలను డీటీపీ చేయించి రెండు ప్రతులను అక్టోబర్ 31 లోగా డీ స్వప్న, ఇంటి నంబర్ 2-7-71, ఎక్సైజ్ కాలనీ, హనుమకొండ చిరునామాకు పంపాలని, ఇతర వివరాలకు సెల్ నంబర్ 9989291299 సంప్రదించా లని ఆమె సూచించారు.

## ఆర్ఎంపీల జిల్లా సహాయ కార్యదర్శిగా వీరస్వామి

గీసుగొండ, సెప్టెంబర్ 16: మండలంలోని కొమ్మాల గ్రామానికి చెందిన కూరపాటి వీరస్వామిని ఆర్ఎంపీ,పీఎంపీ వెల్ఫేర్ ఆసోసియేషన్ జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించినట్లు అధ్యక్షుడు రమేశ్‌కుమార్ తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో అరకొర సిబ్బంది

*బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు*

గోనె యువరాజు

నర్సంపేట రూరల్, సెప్టెంబర్16: అరకొర సిబ్బందితో నర్సంపేట ప్రభుత్వ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రి నిర్వహణ చాలా కష్టంగా ఉంటుందని బీఆర్‌టీయూ జిల్లా అధ్య క్షుడు గోనె యువరాజు అన్నారు. సోమవారం పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ కళాశాల, ఆస్పత్రి నిర్వహణకు గత ఎమ్మెల్యే 180 పోస్టులు మంజూరు చేయించారన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పోస్టులను భర్తీ చేసేందుకు ఏజెన్సీకి అప్పగించి నిరు ద్యోగుల నుంచి డబ్బులు వసూలు చేసిందని ఆరోపించారు. 180 పోస్టులకు 50 పోస్టులు మాత్రమే భర్తీ చేస్తున్నామని కలెక్టర్ ప్రకటించారని, దీంతో పనిచేస్తున్న వారిపై పని భారం పెరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే, కలెక్టర్, కళాశాల ప్రిన్సిపాల్ స్పందించి రిజర్వేషన్లు, రోస్టర్ పద్ధతిలో నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు.

## మండలానికి చేరిన బస్సు యాత్ర

ఖానాపురం, సెప్టెంబర్ 16: ఉద్యమకారులకు ప్రభుత్వం ఉద్యమబంధు ప్రకటించాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చేస్తున్న బస్సు యాత్ర సోమవారం మండలానికి చేరగా ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు చీమల శ్రీనివాస్, వల్లెపు శ్రీనివాస్, మల్లేశ్, ఉపేందర్‌రెడ్డి, వేల్పుల లింగయ్య, వీరమళ్ల రాములు, మస్తాన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి పరామర్శ

వర్ధన్నపేట, సెప్టెంబర్ 16: మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సొసైటీ మాజీ డైరెక్టర్ అబ్బిడి లక్ష్మారెడ్డి మృతి చెందడంతో టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సోమవారం నివాళులర్పించారు. ఆయన కుమారుడు రాజిరెడ్డి, కుటుంబసభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

వర్ధన్నపేట, సెప్టెంబర్ 16: మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బతండాకు చెందిన భూక్యా యాకూబ్(40) వ్యక్తిగత కారణాలతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొంత కాలంగా ఆయన కుటుంబంతో వెళ్లి హైదరాబాద్‌లో ఉంటుండగా మూడు రోజుల క్రితం పురుగుల మందు తాగాడు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందడంతో మృతదేహాన్ని అతని కుటుంబ సభ్యులు తండాకు తీసుకొచ్చి అంత్యక్రియలు చేశారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## ఏఐటీయూసీ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ఖిలావరంగల్, సెప్టెంబర్ 16: భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ నెల 22న జరుగనున్న ఆటో, క్యాబ్, ప్రైవేట్ మోటార్ డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర 3వ మహాసభ వాల్ పోస్టర్‌ను సోమవారం శివనగర్‌లోని తమ్మెర భవనంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నారపు రమేష్, నాయకులు లక్ష్మణ్, బద్రీ, యాకోబు, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ ఆస్పత్రిని నెక్కొండకు తరలించాలి

నెక్కొండ, సెప్టెంబర్ 16: నర్సంపేటలోని సివిల్ ఆస్పత్రిని నెక్కొండకు తరలించేందుకు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కృషి చేయాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. నెక్కొండలో సోమవారం సొసైటీ చైర్మన్ మారం రాము, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్,మాజీ ఎంపీపీ జాటోత్ రమేశ్‌నాయక్, న్యాయవాది కొమ్ము రమేశ్‌యాదవ్ తదితరులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. నర్సంపేట సివిల్ ఆస్పత్రిని మరోచోటికి తరలించే యత్నం జరగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొణిజేటి భిక్షపతి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, మండల నాయకులు తోట సాంబయ్య, గాదె భద్రయ్య, దొనికెన సారంగపాణి, ఈదునూరి యాకయ్య, కారింగుల సురేశ్, పొడిశెట్టి సత్యం తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ మారం రాము, సంగని సూరయ్య తదితరులు

చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద వినాయకుడి నిమజ్జనం చేస్తున్న కలెక్టర్ సత్యశారదా దేవి, విశ్వనాథపురంలో ఊర చెరువులో, దామెర చెరువులో వినాయకులను నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ సిబ్బంది, ఖానాపురంలో నృత్యాలు చేస్తున్న చిన్నారులు, యువత

# గంగమ్మ ఒడికి గణనాథుడు

- వాడవాడలా అంబరాన్నంటిన వేడుకలు
- కనులపండువగా శోభాయాత్రలు
- డప్పుచప్పళ్ల తో కేరింతలు కొట్టిన చిన్నాపెద్దా
- తీరొక్క నైవేద్యాలతో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు

*తొమ్మిది రోజులపాటు విశేష పూజలందుకున్న గణనాథుడు గంగమ్మ ఒడికి చేరాడు. విఘ్నేశ్వరుడికి సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో వినాయక విగ్రహాలను ఉంచి కనుల పండువలా శోభాయాత్రలు నిర్వహించారు. దారి పొడువునా డప్పు చప్పుళ్లు, నృత్యాలు, విన్యాసాలతో చిన్నాపెద్దా కేరింతలు కొట్టారు. గణనాథులకు ఉత్సవ సమితి నిర్వాహకులు ప్రత్యేక పూజలు చేశారు. వాడవాడలా ప్రతిష్ఠించిన ప్రతిమలను అందంగా అలంకరించిన వాహనాల్లో తరలించారు. దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి, మధ్యకోటలోని ఏకశిల, ఉర్సు, మామునూరులోని బెస్తం, పెద్దావి చెరువు, కోనారెడ్డి, ఇల్లంద పెద్ద చెరువు, గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ కట్టమల్లన్న, ఎల్గూరు చెరువు, పాకాల వాగు, సర్వాపురం శివారు దామెర, తదితర చెరువుల్లో గణనాథులను నిమజ్జనం చేశారు. 'జై బోలో గణేశ్ మహరాజ్‌కే.. గణపతి బప్పా మోరియా..' అంటూ నినదిస్తూ గంగమ్మ ఒడికి సాగనంపారు. కాగా, దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద కలెక్టర్ సత్య శారద, కమిషనర్ అశ్విని తానాజీ వాకడేతో కలిసి వినాయక నిమజ్జన వేడుకలను మేయర్ సుధారాణి ప్రారంభించారు. నర్సంపేట పట్టణం సర్వాపురం శివారు దామెర, ఉర్సు చెరువులో వినాయక నిమజ్జనాన్ని కలెక్టర్ డాక్టర్ సత్యశారద పరిశీలించారు.*

*– నమస్తే నెట్‌వర్క్, సెప్టెంబర్ 16*

పడమర కోట అగడ్తలో..

వినాయకుడిని తీసుకెళ్తున్న చిన్నారులు

జై తెలంగాణ నినాదం చేస్తున్న భక్తులు

ఉర్సు చెరువులో..

వడ్డేపల్లి చెరువు వద్ద వినాయకుడి నిమజ్జనం, గణపతులకు హారతి పడుతున్న మహిళలు, కాశీబుగ్గ వర్తక సంఘం వినాయకుడి శోభాయాత్ర, గణనాథుడిని తరలిస్తున్న చాంబర్ వ్యాపారులు

## సాయుధ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్16: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఈసంపెల్లి బాబు అన్నారు. సోమవారం పట్టణంలోని ఐఎంఏ హాల్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాయుధ పోరాటం ఫలితంగా రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూములను భూమి లేని నిరుపేదలకు అందించామన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోరబోయిన కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు నమిండ్ల స్వామి, బోళ్ల సాంబయ్య, పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, నాయకులు కందికొండ రాజు, ఎండీ ఫరీదా, రుద్రారపు లక్ష్మి, ఆంజనేయులు, మొగిళి, సుధాకర్, సారయ్య ఉన్నారు.

## 'చలో కలెక్టరేట్'ను జయప్రదం చేయండి

గీసుగొండ,సెప్టెంబర్ 16: భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఈనెల 18న సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించే చలో కలెక్టరేట్‌ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు మాలోత్ సాగర్ పిలుపునిచ్చారు. సోమవారం గీసుగొండ మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బాధ్యతను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఓదెలు, బ్రహ్మచారి, రమేశ్, దూపాకి రాజు, రమేశ్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం అధ్యక్షుడికి సత్కారం

పర్వతగిరి, సెప్టెంబర్ 16: అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు జిల్లా శ్రీనివాస్‌ను సోమవారం పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు జన్ను నర్సయ్య, వల్లందాసు కుమార్, జంగిలి భాస్కర్, చెన్నయ్య, భాస్కర్, బొట్ల కనకరాజు, చిన్నపెల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు సన్మానం

మట్టెవాడ, సెప్టెంబర్ 16: గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని సోమవారం పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. నగరంలోని 24వ డివిజన్‌లో ఓరుగల్లు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 40 మంది పారిశుధ్య కార్మికులను శాలువాలతో సన్మానించినట్లు ఆకారపు మోహన్ తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు పాల రాకేశ్, శ్రవణ్, భాను, జనార్దన్, నీరజ్, నరేందర్, యాకూబ్ పాషా పాల్గొన్నారు.


పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం

## ఘనంగా మిలాద్ ఉన్ నబీ

కరీమాబాద్/ఖిలా వరంగల్, సెప్టెంబర్ 16: ముస్లింలు సోమవారం ఘనంగా మిలా ద్ ఉన్ నబీ వేడుకలను జరుపుకున్నారు. మహ్మద్ ప్రవక్త పుట్టిన రోజును పురస్కరించు కుని ఫోర్టు రోడ్డులోని ఈద్గాలో తవక్కల్ వెల్ఫేర్ ట్రస్టు చైర్మన్ ఎంఏ జబ్బార్ ఆధ్వ ర్యంలో ఉర్సు దర్గా పీఠాధిపతి ఉబేద్‌బాబా చేతుల మీదుగా అన్నదానం నిర్వహించారు. అదేవిధంగా 37వ డివిజన్ గిరిప్రసాద్‌నగర్‌లో కార్పొరేటర్ వేల్పుగొండ సువర్ణ ఆధ్వ ర్యంలో పాయసం పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బోగి సురేశ్, దూడయ్య, బెడిద వీరన్న, నరేష్, శ్రీనివాస్, గణేశ్, యాకూబ్, జానీ, అక్బర్, షకీల్, సోని, హాజియా, సితార, చాంద్‌పాషా, హసన్‌అలీ బేగ్, మాషూఖ్, దస్తగిరి, వహీద్, మగ్దూం, సలీమ్, యాకూబ్, అష్రఫ్, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

రాయపర్తి, సెప్టెంబర్ 16: మండలంలోని కొత్తూరు గ్రామానికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు మందాటి సుదర్శన్‌రెడ్డి తండ్రి సోమిరెడ్డి కుటుంబాన్ని సోమవారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి కలిసి పరామర్శించారు. అనంతరం సోమిరెడ్డి చిత్రపటం వద్ద పూలమాలలు ఉంచి నివాళులర్పించారు. ఆమె వెంట తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, మండల నాయకులు గోవర్ధన్‌రెడ్డి, వనజారాణి, కందికట్ల రాజయ్య, స్వామి, మహేందర్‌రెడ్డి, కుందూరు విక్రంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి బలవన్మరణం

రాయపర్తి, సెప్టెంబర్ 16: మండలంలోని కొలన్‌పల్లి గ్రామానికి చెందిన నాగండ్ల నాగరాజుయాదవ్(23) ఉరివేసుకుని మృతి చెందాడు. ఎస్సై కొంగ శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. నాగరాజు కొన్నేండ్లుగా హైదరాబాద్‌లో ఆటో నడుపుతూ జీవిస్తున్నాడు. కాగా ఆదివారం సాయంత్రం కొలన్‌పల్లికి వచ్చిన నాగరాజు రాత్రి చీరతో ఉరి వేసుకుని బలవన్మరణం పాల్పడడం పలు అనుమానాలకు తావిస్తున్నది. నాగరాజు గత కొంత కాలంగా మానసిక అనారోగ్య సమస్యలతో సతమతమవు తున్నట్లు తెలిసింది. మృతుడికి తల్లి, సోదరుడు, చెల్లెలు ఉన్నారు.

## డెంగ్యూతో రైతు మృతి

ఖిలావరంగల్, సెప్టెంబర్ 16: డెంగ్యూతో రైతు మృతి చెందిన ఘటన ఆదివారం రాత్రి ఖిలావరంగల్ పడమర కోటలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రైతు ఇనుముల ఎల్లయ్య(55)కు డెంగ్యూ జ్వరం రావడంతో కుటుంబ సభ్యులు నగరంలోని ఓ ప్రైవేట్ దవాఖానకు తరలించారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య సుజాత, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నాడు. కాగా, అంత్యక్రియలకు తీసుకువెళ్లేందుకు రోడ్డుకు అడ్డంగా వినాయకుడి మండపం ఉండడంతో ప్రత్యామ్నాయంగా మరో దారి లేకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచార మివ్వడంతో మండప నిర్వహకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. దీంతో వినాయక విగ్రహాన్ని మరో చోటికి తరలించడంతో అంత్యక్రియలు సోమవారం నిర్వహించారు.

## రైలులో ప్రయాణికుడు..

ఖిలావరంగల్, సెప్టెంబర్ 16: దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో సోమవారం రైల్వే ప్రయాణికుడు మృతి చెందాడు. వరంగల్ జీఆర్పీ హెడ్‌కానిస్టేబుల్ సురేందర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర జాల్నా జిల్లా దౌన్ గ్రామానికి చెందిన విశ్వంభర్(46) అనారోగ్యంతో ఇబ్బంది పడుతూ తన కుమారుడు ఆకాశ్‌తో కలిసి విజయవాడ నుంచి దురంతో ఎక్స్‌ప్రెస్ రైలులో స్వగ్రామానికి వెళ్తున్నాడు. రైలు వరంగల్ సమీపిస్తుండడంతో అతడు అస్వస్థతకు గురికావడంతో తోటి ప్రయాణికులు అధికారులకు సమాచారం ఇవ్వడంతో 108 అంబులెన్స్ సిబ్బంది రైల్వే స్టేషన్‌కు చేరుకున్నారు. వైద్య పరీక్షలు చేయగా అతడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

యోగికి స్వీట్ తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే నరేందర్

## కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ పెద్దపీట

గిర్మాజీపేట, సెప్టెంబర్ 16: కార్యకర్తల సంక్షేమానికి బీఆర్ఎస్ పార్టీ పెద్దపీట వేస్తుందని..కార్యకర్తలకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. సోమవారం యూత్ నాయకుడు పుట్ట యోగి జన్మదినం సందర్భంగా యోగి శివనగర్‌లోని నరేందర్ ఇంటికి వెళ్ళగా నరేందర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి స్వీటు తినిపించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED HOSPITAL STAFF

jobs Apply Now!

★LAB TECHNICIANS-BOYS,
★PHARMACY BOYS (మందుల షాపు)
★OT BOYS కావలెను. సంప్ర : Guardian Hospital, Mulugu 'X' Road, Warangal. 12 to 2 PM.
NTW-0427

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

## గణపతి నిమజ్జనానికి ధర్మారం నుంచి భద్రాచలం..

గీసుగొండ, సెప్టెంబర్ 16: గణపతి నిమజ్జనానికి గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ ధర్మారంలో యలమంచలి ప్రభావతి-రాజేంద్రప్రసాద్ దంపతులు 9 రోజుల పాటు గణపతిని భక్తి శ్రద్ధలతో పూజించారు. అనంతరం తన స్నేహితులతో కలిసి భద్రాచలం గోదావరి నదిలో గణపతిని నిమజ్జనం చేయడానికి తీసుకెళ్లారు. అదేవిధంగా గీసుగొండ మండల కేంద్రానికి చెందిన వీరగోని కవిత-రాజుకుమార్ దంపతులు గణపతిని ప్రతిష్ఠించి కృష్ణా నదిలో నిమజ్జనం చేసేందుకు శ్రీశైలం తీసుకెళ్లారు.

## పోస్టర్ల ఆవిష్కరణ

పోచమ్మమైదాన్, సెప్టెంబర్ 16: తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్స వాల సందర్భంగా పోచమ్మమైదాన్‌లోని రత్న హోటల్ ఎదురుగా ఉన్న మైదానంలో మంగళవారం నిర్వహించనున్న బహిరంగ సభ వాల్ పోస్టర్‌ను ప్రజానాట్య మండలి వరంగల్ జిల్లా కార్యదర్శి వలపదాసు దుర్గయ్య ఆవిష్కరించారు. రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్ర నిర్వహిస్తూ మంగళవారం వరంగల్‌కు రానున్న నేపథ్యంలో సభకు కవులు, కళాకారులు, మేధావులు, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు.

## సీఎం రేవంత్ హామీని నిలబెట్టుకోవాలి

- టెక్స్‌టైల్ పార్కు నిర్వాసితులకు ఇండ్ల స్థలాలతోపాటు ఉద్యోగాలు కల్పించాలి
- బీజేపీ రాష్ట్ర నాయకులు విజయచందర్‌రెడ్డి, కాళీప్రసాద్‌రావు

గీసుగొండ, సెప్టెంబర్ 16: టెక్స్‌టైల్ పార్కు భూ నిర్వాసితులకు స్థలాలతోపాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంతో ఓ మాడల్ కాలనీ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర నాయకులు పెసరు విజయచందర్‌రెడ్డి, డాక్టర్ కాళీప్రసాద్‌రావు అన్నారు. మండలంలోని శాయంపేట టైక్స్‌టైల్ పార్కును సోమవారం సందర్శించి భూ నిర్వాసితుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు విలేకర్లతో మాట్లాడుతూ భూములు కోల్పోయిన కుటుంబాలకు 200 గజాల స్థలంతోపాటు ఇందిరమ్మ ఇండ్లను వెంటనే మంజూరు చేయాలన్నారు. రైతులకు అండగా ఉండాల్సిన ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి భూనిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ రైతులను కించపరిచేలా మాట్లాడుతున్నారని, పద్ధతి మార్చుకోవాలని వారు సూచించారు. గ్రీన్‌ఫీల్డ్ హైవే భూ నిర్వాసితులకు ఇచ్చే పరిహారం ఇక్కడి రైతులకు ఇవ్వాలని కోరారు. రైతులకు న్యాయం జరిగే వరకు బీజేపీ అండగా ఉంటుందన్నారు.

కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జాన్ విక్రం, జిల్లా నాయకులు గట్టికొప్పుల రాంబాబు, ములక ప్రసాద్, కక్కెర్ల శ్రీనివాస్, కొంగల రవి, రైతులు యుగేంధర్, యార వీరారెడ్డి, జక్కు చేరాలు, వెన్నం కుమారస్వామి, బుచ్చయ్య, రమేశ్, మహేందర్, రాజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర నాయకులు విజయచందర్‌రెడ్డి, కాళీప్రసాద్‌రావు

## గణపతి లడ్డూలకు వేలం

కాశీబుగ్గ/పోచమ్మమైదాన్/సంగెం, సెప్టెంబర్16: నగరంలోని కాశీబుగ్గ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి లడ్డుకు వేలం పాట నిర్వహించగా రూ.81వేలతో గుల్లపెల్లి(బాంబుల) రాజుకుమార్ దక్కించుకున్నాడు. అదేవిధంగా వరంగల్ 12వ డివిజన్ సెకండ్ డాక్టర్స్ కాలనీలోని శ్రీవరద వెంకటేశ్వరస్వామి వద్ద ఏర్పాటు చేసిన గణనాథుడి లడ్డును రూ.77 వేలకు సింగిరికొండ సంతోష్ కుమార్ దక్కించుకున్నాడు. దేశాయిపేట రోడ్డులోని మర్రి వెంకటయ్య కాలనీలో సూర్యమిత్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి వద్ద లడ్డూ వేలం పాటలో రూ.69,600లకు స్థానికుడు పి.రాజేష్ దక్కించుకున్నారు. సంగెం మండలంలోని సపావట్ తండాలో వినాయకుడి లడ్డూను రూ. 51,516లకు సపావట్ రాజు-రాజేశ్వరి దంపతులు కైవసం చేసుకున్నారు.

## ఉర్సుగుట్టపై ఆదిమానవుల ఆనవాళ్లు

రాతి గొడ్డలి చూపుతున్న చరిత్రకారులు

కరీమాబాద్, సెప్టెంబర్ 16: నగరంలోని ఉర్సుగుట్టపై ఆదిమానవుల ఆనవాళ్లు ఉన్నాయని చరిత్ర పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి అన్నారు. ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం చొల్లేటి శ్రీనివాస్, ప్రతాప్ మార్క్స్‌తో కలసి ఉర్సు గుట్టను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉర్సు గుట్ట పై భాగంలో రెండు శిలల మధ్య గల ఇరుకైన మార్గంలో రచించిన శృంగార కావ్యం, ఆది మానవుల కాలం నాటి రాతి గొడ్డలి కనుగొన్నామన్నారు. ఉర్సు గుట్టను అభివృద్ధి చేసి పర్యాటకులు వచ్చేలా చూడాలన్నారు.

## ఉద్యమకారులను ప్రభుత్వం ఆదుకోవాలి

నర్సంపేట రూరల్, సెప్టెంబర్16: ఉద్యమకారులకు ప్రభుత్వం ఉద్యమ బంధు ప్రకటించాల్సిందేనని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం (టీయూఎఫ్) రాష్ట్ర బాధ్యుడు చీమ శ్రీనివాస్, రాష్ట్ర మహిళా విభాగం బాధ్యురాలు పోతు జ్యోతిరెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అమరవీరుల స్తూపం నుంచి ఉద్యమకారులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి మ్యానిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఉద్యమ బంధు పథకం అందించాలన్నారు. ఉద్యమకారులకు 250చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5లక్షలతో డబుల్‌బెడ్ రూం ఇళ్లు, నెలకు రూ.25వేల ఫించన్ అందించాలని తెలిపారు. కార్యక్రమంలో టఫ్ జిల్లా నాయకులు రామసహాయం ఉపేందర్, అప్పాల సుదర్శన్, పుట్టపాక కుమారస్వామి, వల్లెపు శ్రీనివాస్, ఇర్పాన్, స్వామి, రవి, సురేష్, సాంబయ్య, కొంరయ్య

## చైతన్య యాత్రకు బయలు దేరిన ఉద్యమకారులు

చెన్నారావుపేట, సెప్టెంబర్16:తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు మండలం నుంచి ఉద్యమకారులు సోమవారం బయలుదేరి వెళ్లారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని వారు చైతన్య యాత్రను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలంలోని ఉద్యమకారుల నాయకులు వీరారెడ్డి, రాజీరు మాట్లాడుతూ ఉద్యమకారులకు ఇస్తామన్న 250 గజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్, హెల్త్ కార్డులు, గుర్తింపు కార్డులను వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వీరాసింగ్, లింగమూర్తి, సాంబయ్య, లక్ష్మణ్, అశోక్, గణేశ్, రాజు, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.